# విదేశీ మెడికోలకు సహకారం అందిస్తా: మల్లు

ఖైరతాబాద్, జూలై 30 ప్రభాతవార్త

విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు పూర్తిస్థాయి సహకారాలు అందించేందుకు అన్నివిధాలా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లు రవి పేర్కొన్నారు. ఆదివారం నగరంలో మెడికో అబ్రాడ్ నిర్వహించిన విదేశాలకు వెళ్లే వైద్యవిద్యార్థుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రం నుంచి చైనాకు వెళ్లే వైద్య విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగినా, కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. అంతకుముందు చైనా వైద్య విశ్వవిద్యాలయం పరిపాలనాధికారి కిట్టి, ప్రతినిధి లిఖిలు మాట్లాడుతూ చైనా విద్యపై పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. రాష్ట్రం నుంచి చైనాకు వైద్య విద్య కోసం వచ్చే విద్యార్థులకు వైద్య విద్యతో పాటు అక్కడి హాస్టల్ పరిస్థితులను విద్యార్థులకు వివరించారు. అనంతరం మెడికో అబ్రాడ్ సంస్థ ప్రతినిధి రాజారాం మాట్లాడుతూ రాష్ట్రం నుంచి తమ సంస్థ ద్వారా అనేక మంది విద్యార్థులు చైనాలోని విశ్వవిద్యాలయానికి వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారన్నారు. రెండు నెలల్లో విద్యార్థులందరికీ పూర్తిగా అవగాహన కల్పించిన అనంతరం అక్కడి విశ్వవిద్యాలయాలకు పంపించటం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జింబో మెడికల్ యూనివర్శిటీ డైరెక్టర్ ఎం.ఆర్.మొగ్గి, ప్రొఫెసర్ నిరంజన్‌పాల్‌తో పాటు దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.